# కులాల మధ్య చిచ్చు పెట్టే వారితో జాగ్రత్త

- ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ మండలాల నాయకులు



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



గులాబీల జెండలమ్మ పాటకు గిరిజన మహిళలతో కలిసి డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

గద్వాల, నవంబర్ 23 : త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొంత మంది బహుజన వాదం పేరుతో ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి వస్తున్నారని వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండలం చర్లగార్ల పాడ్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు విష్ణు, నర్సింహ, బీసన్న, శంకర్, దస్తగిరి, రాముడు, తిమ్మప్ప, వీరేశ్, నరేశ్‌తోపాటు 35మంది, అదే మండల కేంద్రానికి చెందిన నర్సింహులు, వెంకట్రాములు, నాగేంద్ర, గోపాల్‌తో పాటు 25మంది, గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 4, 6వ వార్డులకు చెందిన మద్దిలేటిఆచారి, వీరబాబు, వర ప్రసాద్, శ్రీనివాస్, బీచుపల్లి, శంకరయ్య, శ్రీనివాస్, రాఘువేంద్ర, రాజేశ్, శేషాచారి, సునీల్, సాహిద్‌తోపాటు 50మంది వార్డు నాయకుడు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ ఎస్‌లో చేరారు. 18వ వార్డుకు చెందిన సతీశ్, రాకేశ్, కార్తీక్, ఆకాష్, నితీన్, సాయితేజ, వరుణ్‌గౌడ్, రాఘువేంద్ర, శశిధర్, కాంత్‌రెడ్డి, సుధీర్‌తోపాటు 50 మంది, జమ్మిచేడుకు చెందిన కృష్ణయ్య గౌడ్, పరశురాముడు, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహులు గౌడ్‌తో మరి కొంతమంది కార్యకర్తలు పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వారం రోజుల పాటు పార్టీలో చేరిన కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. గద్వాలకు వలస వచ్చిన టూరిస్ట్ నాయకులు ఓటర్లను ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తారని వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, వేణు గోపాల్, కోడిగుడ్ల సలాం, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, నరేందర్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, గంగాధర్‌గౌడ్, సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఐదేండ్లు సంక్షేమానికి భరోసాగా ఉంటా..

ధరూర్, నవంబర్ 23 : కార్యకర్తలు ఐదు రోజులు కష్టపడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ వివరిస్తే బీఆర్‌ఎస్ గెలుపు తథ్యమని దీంతో ఐదేండ్లు సంక్షేమానికి భరోసా తాను ఉంటానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో బూత్‌లెవెల్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో గురు వారం సమీక్షా సమావేశం నిర్వహించి ఐదురోజుల ప్రచార వ్యూహంపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో మనం ధైర్యంగా ప్రజల ముందుకెళ్లి ప్రగతిని వివరించి ఓట్లడిగే భరోసానిచ్చిందని ఇక మనం ప్రజల ముందుకెళ్లడమే పనిగా పెటుట్కోవాలని సూచించారు. కాంగ్రెస్‌ను రాష్ట్రంలో భారీ స్థాయిలో గెలిపించుకున్న ప్రజలే వద్దు అంటున్నారు, ఆలస్యం చేయడం నేరుగా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ గ్యారెంటీలను ఎండగట్టి, మన పథకాలు వివరించి ఓటును అభ్యర్థించాలని సూచించారు. విజయం చేతిలో ఉంది.. అడుగు ముందుకేసి భారీ మెజార్టీ సాధించుకోవడమే ఆలస్యం అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, పాగుంట ఆలయ కమిటీ చైర్మన్ నాగర్‌దొడ్డి వెంకట్రామిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, ఎన్నికల ఇన్‌చార్జి రాకేశ్, నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, గడ్డం కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రామన్న, శ్రీధర్, ప్రభాకర్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, అబ్రహం, వెంకటేశ్‌నాయుడు, అంజిసాగర్, ఈశ్వర్, మండల యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షులు భరత్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అక్కడే సక్కగ లేదు మనకు వచ్చి చెబుతున్నారు

కేటీదొడ్డి, నవంబర్ 23 : కర్ణాటక కాంగ్రెస్ వాళ్ల తీరు చూస్తుంటే జాలేస్తుంది.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల పరిస్థితి దారుణంగా తయారైంది.. అక్కడే సక్కగ లేదు మన వద్దకు వచ్చి ఏదేదో చేస్తున్నామని చెబుతున్నారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని తూర్పుతండా, వాగుతండా, గువ్వలదిన్నె, పూజారితండా, తోటతండా గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కన్నీళ్లు మిగిలిస్తే బీఆర్‌ఎస్ పార్టీ సంక్షేమంతో పాటు అభివృద్ధిలో పరుగులు పెట్టించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ గతాన్ని తీసుకరావడానికి ప్రయత్నిస్తుందని, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే 50ఏండ్లు వెనక్కి వెళ్తామన్నారు. తండాలో వేరే ఊరివాళ్లు వచ్చి పోటీ చేస్తామంటే ఓటు వేస్తామా..ఇప్పుడు మన గద్వాలలో అదే తీరు ఉందన్నారు. ఎక్కడ నుంచో వచ్చి మన దగ్గర పోటీ చేస్తున్నారని, పోటీ చేస్తే చేయని కానీ మాయ మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. గతంలో తండావాసులను ఓట్ల మిషన్లుగా చూశారు. మిమల్ని పట్టించుకున్న వారే లేరు. ఇప్పుడు మీకంటూ ఒక గుర్తింపును బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చింది. ప్రజలు గతాన్ని గుర్తించుకొని ఓటు వేయ్యాలన్నారు. పక్కనే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ఏం చేయడానికి చేత కాదని, తెలంగాణలో ఏం చేస్తారని ప్రశ్నించారు. కారు గుర్తుకు ఓటేస్తే రైతులకు 24గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, అవ్వతాతలకు రూ.5వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6వేలు, గ్యాస్ సిలిండర్ రూ.400, రేషన్‌కార్డు ఉన్న వారందరికీ బీమా వర్తిస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షేమమే ఉండన్నారు. పక్కన ఉన్న కర్ణాటకలో ఏమీ లేదు కానీ తెలంగాణలో చేస్తారంటే ఎలా నమ్మాలి అని ప్రజలు వారిని నిలదీయాలన్నారు. ప్రజలందరూ బీఆర్‌ఎస్ గుర్తు కారుకు ఓటేయ్యాలన్నారు. ఇంతమంది ప్రజలు వస్తారని ఊహించలేదన్నారు. మీ అభిమానానికి రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, గడ్డం కృష్ణారెడ్డి, చక్రధర్‌రావు, జెడ్పీటీసీ రాజశేఖర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు హనుమంతు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు, ఉపాధ్యక్షులు వెంకటేష్‌గౌడు, రంగారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచులు తిమ్యా నాయక్, మహాదేవి, జమున నాయకులు గోపాల్‌రెడ్డి, గోపి, రాజేశ్, శేఖర్‌రెడ్డి, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.



పులికల్‌లో గజమాలతో ఎమ్మెల్సీ చల్లా సత్కరిస్తున్న గ్రామస్తులు

# ఆగమైతే గోసపడుతం

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని ఆదరించండి
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అయిజ, నవంబర్ 23 : ప్రతి పక్షాలు కల్లబొల్లి కబుర్లు చెబుతారని, వాటిని విని ఆగమై ఓటు వేస్తే గోసడుతామని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ మనల్ని నమ్మి అలంపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడిని ఎంపిక చేశారని, విజయుడికి భారీ మెజార్టీ అందించి గెలిపించాలన్నారు. గురువారం మండలంలోని మేడికొండ, పులికల్, రాజాపురం, బైనపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడి తరపున ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇవ్వడంతోపాటు పంట పెట్టుబడికి రైతుబంధు ఇస్తున్నడన్నారు. రైతు అకాల మృతి చెందితే కుటుంబం ఆగం కాకుండా రైతు బీమా ద్వారా రూ. 5లక్షలు ఇచ్చి ఆదుకుంటున్నట్లు తెలిపారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అయిజ మండలంలోని ఆర్డీఎస్, నెట్టెంపాడ్ ప్రాజెక్టుల ద్వారా పుష్కలంగా సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను 6 నెలల్లోనే పూర్తి చేసి ఆర్డీఎస్ ప్రధానకాల్వకు లింక్ కలిపి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నెట్టెంపాడ్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కాల్వలను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు పారించేందుకు కృషి చేస్తామన్నారు. అయిజ, మేడికొండ, పులికల్ వరకు పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డును సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. మేడికొండను మండలం, సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేసి, రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చేలా చూస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అలంపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయుడిని ఆదరించి, కారు గుర్తుకు ఓటు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మేడికొండ, పులికల్, రాజాపూర్, బైనపల్లి, తుపత్రాల గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. పులికల్ గ్రామంలో భారీ గజమాలను క్రేన్ సహాయంతో ఎమ్మెల్సీ చల్లాను సత్కరించి ఘన స్వాగతం పలికారు.

### ఆదరిస్తే అభివృద్ధి చేస్తా..

అయిజ రూరల్ , నవంబర్ 23 : బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడికు ఓటు వేసి ఆదరిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బింగిదొడ్డి, దేవబండ, ఎక్లాస్‌పురం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా చల్లా మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్, రైతుబంధు రూ.16వేలకు పెంపు, సౌభాగ్యలక్ష్మి కింద రూ.3వేలు, కేసీఆర్ ఆరోగ్యరక్షగా రూ.15 లక్షలు, ఆసరా పింఛన్ రూ.5,016, ప్రతి ఇంటికీ రూ.5 లక్షల కేసీఆర్ బీమా, అందరికీ సన్నబియ్యం తదితర ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బుధవారం అయిజలో జరిగిన కాంగ్రెస్ సభ ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతుండగా ప్రజలందరూ గుంపులు గుంపులుగా సభనుంచి వెళ్లిపోయారని గుర్తుచేశారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పోయిందని చెప్పారు. నియోజకవర్గ ప్రజలందరూ బీఆర్‌ఎస్ వైపు ఉన్నారని,ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎంగా గెలిపిస్తామని తెలిపారు.

# కేసీఆరే మన భరోసా..

- అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 23 : సీఎం కేసీఆరే తెలంగాణ రాష్ట్ర భరోసా అని, బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు తెలిపారు. ఎర్రవల్లి మండలంలోని షేక్‌పల్లి గ్రామంలో ఎంపీపీ స్నేహ, సర్పంచ్ రవి, బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డితో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అమలుపరుస్తున్న సంక్షేమపథకాలను గడపడగపకూ వివరిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంతు, సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, రాందేవ్‌రెడ్డి, వీరబాబు, ప్రవీణ్, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

# దివ్యాంగులు,వృద్ధులకు హోం ఓటింగ్

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, నవంబర్ 23 : ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చిన 80ఏండ్ల పైబడిన వ్యక్తులు, దివ్యాంగులకు హోం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని జిల్లాలో 15మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ వల్లూరు క్రాంతి చెప్పారు. గురువారం గద్వాల మున్సిపాలిటీలో గంటవీధిలో ఉండే రాజు(పోలింగ్‌స్టేషన్265)పరిధిలో ఉండగా 1065 నెంబర్‌తో దివ్యాంగుడు ఓటు హక్కు వినియోగించుకున్నాడని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ రాజుతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఈసారి హోం ఓటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసిందని మీ ఇంటికే వచ్చి ఓటు వేయించుకున్నందుకు ఎలా ఉందని అడుగగా దానికి రాజు సమాధానమిస్తూ గతంలో క్యూలైన్‌లో గంటల తరబడి నిలబడి ఓటు వేసేవారమని ప్రస్తుతం హోం ఓటింగ్ ద్వారా ఇంటి దగ్గరే ఓటు వేయడం సంతోషంగా ఉందన్నారు.పోలీస్ బందోబస్తు మధ్య ఓటింగ్ నిర్వహించారు. కలెక్టర్ వెంట మైక్రోఅబ్జర్వర్ కష్ణాలలిత్, అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, పోలింగ్ అధికారి మహేందర్‌గౌడ్, తాసీల్దార్ వహిదా, బీఎల్‌వోలు అరుణ, రాఘవేంద్ర ఉన్నారు.

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి

ఈనెల 30న జరిగే పోలింగ్‌కు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల మండలం కొత్తపల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 208, 209లను కలెక్టర్ తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్‌సౌకర్యం, ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 25వ తేదీవరకు ఓటర్ స్లిప్‌ల పంపిణీ పూర్తి చేయాలని బీఎల్‌వోలకు కలెక్టర్ ఆదేశించారు.

### ఈవీఎంల తరలింపునకు ఏర్పాట్లు పూర్తి

సాధారణ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని గద్వాల నియోజకవర్గానికి కేటాయించిన ఈవీఎంల తరలింపునకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గద్వాల నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు వసంత్‌కుమార్, హైదరబాద్ నుంచి వచ్చిన ఈవీఎం ఇంజినీర్లతో కలిసి బీయూ, సీయూ, వీవీప్యాట్‌ల కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. 29న డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో సెక్టార్ వారిగా సంబంధించిన పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారులు అపూర్వచౌహాన్,శ్రీనివాసులు ఉన్నారు.



దివ్యాంగుడి హోం ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి